RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG

మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 గురువారం 07 నవంబర్ 2024

Digital Edition

## విజయమ్మ వీడియో రిలీజ్

మన సాక్షి గొంతుక డెస్క్ వైఎస్ జగన్, షర్మిల మధ్య ఆస్తి తగాదాలు ఏపీలో సంచలనం సృష్టిస్తున్నాయి. ఇదే అదునుగా జగన్పై టీడీపీ రకరకాల వదంతులను ప్రచారం చేస్తుంది. సొంత తల్లినే చంపించేందుకు జగన్ చూశారని కూడా ఆరోపించింది. దాన్ని బహిరంగ లేఖ ద్వారా వైఎస్ విజయమ్మ ఖండించింది. అయినప్పటికీ అది ఫేక్ లెటర్ అంటూ జగన్పై టీడీపీ వ్యక్తిత్వ హననానికి పాల్పడింది. ఈ నేపథ్యంలో వైఎస్ విజయమ్మ డైరెక్ట్ స్పందించారు. తన కుమారుడు, వైఎస్ జగన్ను సమర్థిస్తూ ఈసారి ఏకంగా వీడియోనే రిలీజ్ చేశారు.ఏపీలో రాజకీయాలు వ్యక్తిగత విమర్శల నుంచి కుటుంబ వ్యవహారాలను బయటపెట్టి వారి వ్యక్తిగత హననం చేసే వరకు వచ్చాయని వైఎస్ విజయమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ జగన్, షర్మిల మధ్య ఉన్న ఆస్తి విభేదాలను అడ్డుపెట్టుకుని కొందరు తమ క్యారెక్టర్ను దిగజార్చాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఎవరి కుటుంబంలోనైనా భిన్నాభిప్రాయాలు సహజమేనని అన్నారు. కానీ వాటిని అడ్డుపెట్టుకుని ఇలాంటి దుష్ప్రచారం చేయడం బాధ కలిగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి కోసం తమను అడ్డుపెట్టుకుని ఇంత నీచానికి దిగజారుతారా అని మండిపడ్డారు.ఏదైనా విబేధాలు వస్తే తల్లికి కొడుకు కాకుండా పోతాడా? అన్నకు చెల్లి కాకుండా పోతుందా అని వైఎస్ విజయమ్మ ప్రశ్నించారు. ఎప్పుడో జరిగిన కారు ప్రమాదాన్ని కూడా రాజకీయ లబ్ది కోసం వాడుకోవడం సరికాదని హితవు పలికారు. రాజకీయాల్లో ఇంతటి దిగజారుడుతనాన్ని చూస్తుంటే అసహ్యం వేస్తుందని తెలిపారు. ఇకపై తమ పరువుకు సంబంధించిన విషయాలపై తప్పుడు ప్రచారం చేస్తే పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. రాజకీయంగా పోరాడాలంటే జగన్తో డైరెక్టా పోరాడాలని అన్నారు



## 2026 ఎన్నికల్లోనూ డీఎంకే దే విజయం



మన సాక్షి గొంతుక డెస్క్ భారతఅభివృద్ధికిదోహదపడుతోందంటూ తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పలు వ్యాఖ్యలు చేశారు. తమిళనాడులోని కొంగు బెల్ట్ పర్యటన సందర్భంగా అక్కడ నిర్వహించిన కార్యక్రమంలో స్టాలిన్ మాట్లాడారు.అభివృద్ధి కార్యక్రమాలే లక్ష్యంగా తమ ద్రవిడియన్ మోడల్ పాలన కొనసాగుతోందని స్టాలిన్ చెప్పారు. ప్రజలు తమకు ఓటు వేసినా, వేయకపోయినా ద్రావిడ మోడల్ ప్రభుత్వం ప్రజల హృదయాలతో ముడిపడి ఉందని అన్నారు.అందుకే ప్రజలు తమకు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. వారు తన నుంచి మరింత ఆశిస్తున్నారని చెప్పారు. గత అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలతో పోల్చితే ఇప్పుడు డీఎంకే ప్రజాదరణ మరింత పెరిగిందని తెలిపారు.తమిళనాడు అభివృద్ధి మోడల్ దేశ మోడల్గా నిలుస్తోందని చెప్పారు. తమిళనాడు ఇప్పుడు దేశంలో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, గొప్ప పట్టణీకరణ రాష్ట్రంగా ఉందని తెలిపారు. ఐక్యరాజ్యసమితి ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేయడంలో తాము ముందుంటామని చెప్పారు. అమలు డీఎంకే వ్యవస్థాపకుడు సీఎన్ అన్నాదురై మాటలను స్టాలిన్ గుర్తు చేశారు. అప్పట్లో దక్షిణాది క్షీణిస్తున్న సమయంలో ఉత్తరాది అభివృద్ధి చెందుతోందని అన్నాదురై చెప్పేవారని తెలిపారు. ఇప్పుడు తాము దక్షిణాదిని వర్ధిల్లేలా చేశామని అన్నారు. ఈ వాస్తవాన్ని కాదనలేమని తెలిపారు. 2026 ఎన్నికల్లోనూ డీఎంకే విజయం సాధిస్తుందని అన్నారు.

## నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో




మన సాక్షి గొంతుక డెస్క్ వాడు అరెస్టు అయితడు.. వీడు అరెస్టు అయితడు అంటూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందరి జాతకాలు చెబుతున్నాడు.. అసలు నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు.వాడు అరెస్టు అయితడు.. వీడు అరెస్టు అయితడు అంటూ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందరి జాతకాలు చెబుతున్నాడు.. అసలు నువ్వు ఎప్పుడు జైలుకు వెళ్తావో చూసుకో అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ భవన్లో కేటీఆర్ ఇవాళ మీడియాతో మాట్లాడారు.వీడు జైలుకు పోతడు.. వాడు జైలుకు పోతడు అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందరి జాతకాలు చెబుతున్నాడు. నువ్వు ఎప్పుడు పోతావో చూస్కో.. నువ్వు హోం మంత్రివా.. డీజీపీవా.. నువ్వు ఎవడు.. ఎవరు అరెస్టు అయితరు.. ఎప్పుడు అరెస్టు అయితరు అని చెప్పడానికి..? నువ్వు, నీ ముఖ్యమంత్రి కేక్ కోసుకుని తిన్నట్టు కోసుకొని తినండి. రాష్ట్రంలో విచ్చలవిడి అవినీతి చేయండి. నీ కుటుంబ కంపెనీకి వేల కోట్ల కాంట్రాక్టులు ఇచ్చి దండుకో. కానీ జైలుకు మాత్రం వేరేవాళ్లు వెళ్లాలి. ఇదేనా నీ నీతి.. నీ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి..? అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు.నీ కంపెనీకి కనీసం ఆఫీస్ ఆఫ్ బెన్ ఫిట్ అని కూడా పట్టించుకోకుండా ఏ విధంగా పనులు కట్టబెడతారు. రేవంత్ రెడ్డి, మేఘా కృష్ణారెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. అమృత్ టెండర్లను కూడా పొంగులేటి కంపెనీకి ఇచ్చారు. రాఘవ కంపెనీని కూడా గతంలో రేవంత్ రెడ్డి తిట్టాడు. ఇప్పుడు మాత్రం ఆ కంపెనీకి పనులు ఇస్తున్నాడు. మూసీని కూడా టెండర్లు కాకముందే మేఘాకు ఇవ్వాలని అన్ని ఏర్పాట్లు చేసేశారని కేటీఆర్ తెలిపారు.

## ఢిల్లీకి పవన్ కల్యాణ్...



మన సాక్షి గొంతుక డెస్క్ పవన్ కల్యాణ్ ఢిల్లీ వెళ్లి అమిత్ షాతో భేటీ కానుండటం ఏపీ రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై ..ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇవాళ ఢిల్లీ వెళ్లనున్నారు. ఏపీలో ఇవాళ కేబినెట్ భేటీ జరగనుంది. కేబినెట్ సమావేశం ముగిసిన తరువాత వెలగపూడి సచివాలయం నుంచి నేరుగా రోడ్డు మార్గం ద్వారా పవన్ కల్యాణ్ గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకు విమానంలో పవన్ కల్యాణ్ ఢిల్లీకి వెళ్తారు. సాయంత్రం 5.45 గంటల సమయంలో ఢిల్లీ ఎయిర్ పోర్టుకు చేరుకోనున్న పవన్.. సాయంత్రం 6.30 గంటల సమయంలో కేంద్ర హోం శాఖ మంత్రితో పవన్ కల్యాణ్ భేటీ కానున్నారు.పవన్ కల్యాణ్ ఢిల్లీ వెళ్లి అమిత్ షాతో భేటీ కానుండటం ఏపీ రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది. రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులపై అమిత్ షాతో భేటీలో పవన్ చర్చించనున్నట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం పవన్ కల్యాణ్ రాష్ట్రంలో పోలీసు అధికారుల పనితీరుపై కాస్త అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు మంగళవారం మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి కుటుంబానికి చెందిన సరస్వతి పవర్ ప్రాజెక్టు భూములను పరిశీలించారు. అయితే, అమిత్ షాతో భేటీలో పవన్ ఈ రెండు అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు ప్రమాణ స్వీకారం

మన సాక్షి గొంతుక డెస్క్ తితిదే ఛైర్మన్ గా బీఆర్ నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. తిరుమలలో ఈవో శ్యామలరావు ఆయనతో ప్రమాణం చేయించారు.తితిదే ఛైర్మన్ గా బీఆర్ నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో బీఆర్ నాయుడు, 16 మంది పాలక మండలి సభ్యులతో ఈవో శ్యామలరావు ప్రమాణం చేయించారు. అనంతరం శ్రీవారిని బీఆర్ నాయుడు దర్శించుకున్నారు. తొలుత తితిదే ఛైర్మన్కు ఆలయ మహాద్వారం వద్ద అదనపు ఈవో వెంకయ్య చౌదరి స్వాగతం పలికారు.



# డ్రగ్స్ గంజాయి మరియు బెట్టింగ్ లపై ప్రభుత్వం కట్టినమైన చర్యలు తీసుకోవాలి

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి** లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం డ్రగ్స్ గంజాయి మరియు బెట్టింగ్ పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలిచిన్న వయసులో ఉన్న విద్యార్థుల జీవితాలు అగం ఔతునాయి.పట్టణ ప్రాంతలతో పాటు గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రభావం చూపుతున్న వైనం.పైసల కోసం కుట్టుంబ సభ్యులని ఇబ్బంది పెడుతున్నారు లేదా అప్పులు చేస్తున్నారు .బెట్టింగఆప్ బిలని వెంటనే బ్యాన్ చేయాలి .వీటిపై ప్రభుత్వంకఠిన చర్యలు





తీసుకొని అరికట్టాలి అని నా మనవి.పాల్తి శంకర్ నాయక్ నాగార్జున సాగర్ నియోజకవర్గం బిజేపి నాయకులు2:47 జూఎ, 6/11/2024ి ం91 97044 46074: పెద్దవూర మండలంలో ఐకెపి కేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మన సాక్షి గొంతుకప్రతి నిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం నాగార్జున సాగర్ నియోజకవర్గం, పెద్దవూర మండలం, లొ ధాన్యం కొనుగోలు చేయుటకు పెద్దవూర వ్యవసాయ మార్కెట్లో ఐకెపి కేంద్రం ను ప్రారంభించిన నాగార్జునసాగర్ నియోజకవర్గం, శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మరియు వైస్ చైర్మన్, అధికారులు,పెద్దవూర మండలం నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రగ్బీ,ఫుట్ బాల్ ల్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు అభినందన

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో రాణించడం ద్వారా మెరుగైన ఉద్యోగ అవకాశాలు వుంటాయని మరింతగా శిక్షణ పొంది రాష్ట్రం నుండి జాతీయ స్థాయికి ఎదిగి వన్నె తీసుకురావాలని జిల్లా విద్యాశాఖాధికారి రాము అన్నారు.జిల్లా కేంద్రంలో ధర్మకంచ పాఠశాలలో రగ్బీ మరియు ఫుట్బాల్ లో రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించి పాఠశాల వ్యాయామోపాధ్యాయులు నరేందర్ నాన్న గారి పేరు మీద అందజేసిన క్రీడా దుస్తులను క్రీడాకారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కరుణ,ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రావు,లింగం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం..

## పోస్టర్ ఆవిష్కరణ..ట్రాక్టర్ లతో ర్యాలీ...

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ఇటికాలపల్లి గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించి, ర్యాలీ నిర్వహించారు.ఆనంతరం యూనియన్ అధ్యక్షులు బొడిగం శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం నవంబర్ 6 న ప్రపంచ ట్రాక్టర్ యజమానుల దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు.రైతు లేనిదే రాజ్యం లేదు అని రైతు జీవితంలో ట్రాక్టర్ భాగమైందని,గతంలో ఎద్దులతో వ్యవసాయ పనులు చేపట్టేవారని,ట్రాక్టర్లు మార్కెట్లోకి ప్రవేశించాక ,రైతులు ట్రాక్టర్ లతో వ్యవసాయం చేయడం మొదలుపెట్టి,ట్రాక్టర్తో కొద్దిపాటి సమయంలో కొన్ని ఎకరాల మేర పొలం సాగుకు సిద్ధం చేస్తున్నారని,పత్తి, వరి తదితర చేలలో క్రిమిసంహారక మందుల పిచికారీకి సైతం వాడుతున్నారని,వరికోతలకు హార్వేస్టర్



వినియోగిస్తున్నారని.ఒక్కోగ్రామంలో సుమారుగా 40 నుంచి 50 వరకు ట్రాక్టర్లు ఉన్నాయని,ఫ్రంట్ బ్లేడ్, వరికోసే యంత్రాలు సైతం ఉన్నాయని, పొలం పనులే కాకుండా ట్రాక్టర్ వినియోగంతో మరెన్నో కమర్షియల్ పనులు చేస్తున్నారని, ఇంటి నిర్మాణానికి ఇసుక, కంకర, మొరం, ఇటుక తదితర ముడి సరుకుల రవాణకు ట్రాక్టర్ల వాడకం పెరిగిందన్నారు.అనంతరం స్వీట్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు రావుల శ్రీకాంత్ రెడ్డి, వడ్లకొండ రవికుమార్, రావుల భాస్కర్ రెడ్డి, రావుల క్రాంతి కుమార్, పిట్టల రమేష్, ఇండ్ల భాస్కర్, ఇండ్ల సూరి, బియ్య వెంకటేష్, జేరిపోతుల బాబు, జేరిపోతుల శ్రీకాంత్, ఒగ్గు సిద్ధులు, పిట్టల విగ్నేష్, గాగిల్లపురం సత్తయ్య, యూనియన్ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకులకు భద్రత కల్పించాలి

## వేతనాలు లేక ఆందోళనలో అతిథిఅధ్యాపకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని,పెండింగ్ వేతనాలను మంజూరు చేయాలని అతిథి అధ్యాపకుల జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షురాలు గుదూరి సింధుజ అన్నారు.బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన అత్యవసర సమావేశంలో వారు మాట్లాడుతూ అతిథి అధ్యాపకుల కు నెలల తరబడి వేతనాలు లేక పోవడం వలన కుటుంబ పోషణ కోసం అష్టకష్టాలు పడాల్సి వస్తోందని,ఆర్థిక ఇబ్బందుల వల్ల భాద్యతలు నిర్వర్తించడంలో అతిథి అధ్యాపకులు మానసికంగా ఎంతో ఒత్తిడి కి గురవుతున్నారని,ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న పొలిటికల్ సైన్స్, చరిత్ర భోదిస్తున్న అతిథి అధ్యాపకురాలు శ్రీమతి రాధ ప్రస్తుతం యశోద హాస్పిటల్ లో బ్రెయిన్ స్ట్రోక్ తో ఇబ్బంది పడుతూ చికిత్స పొందుతున్నారు.అలా ఎంతో మంది అతిథి అధ్యాపకులు మానసికంగా పని ఒత్తిడి కి గురు అవుతున్నారు.ప్రస్తుత ప్రభుత్వం నిధులు కేటాయించినా కూడా అధికారుల నిర్లక్ష్యం వలన ప్రతి నెల వేతనాలు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న అతిథి అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించి ఆదుకోవాలని అన్నారు.అతిథి అధ్యాపకులు కూడా ఆందోళనకు గురికాకుండా సంయమనం పాటించాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు మనకు అండగా ఉంటామని హామీ ఇచ్చి,మేనిఫెస్టో లో పొందుపరిచిన అమలు చేయలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసిన కూడా ఇంటర్ బోర్డు అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇప్పటి వరకూ జీతాలు లేక అవస్థలు పడుతున్నామని,కుటుంబ పోషణ భారంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.అదేవిధంగా కాంగ్రెస్ మేనిఫెస్టో లో పొందుపరిచిన విధంగా 42 వేల నెల వేతనం ఇవ్వాలని,11 సంవత్సరాలుగా పనిచేస్తున్నామని హైకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ పెద్దలు ఇప్పటికైనా ఆలోచించి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల కు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మంత్రులను భట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పొన్నం ప్రభాకర్,దామోదర రాజనర్సింహ, సీతక్క,కొండ సురేఖ,కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి వంటి ముఖ్యులను గాంధీ భవన్ లో కలిసి విన్నవించు కోవడం జరిగిందన్నారు.కోదండరాం,తీన్మార్ మల్లన్న వంటి వారి సలహా మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సూపర్ న్యూమరి పోస్టులు క్రియేట్ చేసి పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల జీవితాలు కాపాడాలని కోరారు.ఈ సమావేశం లో అతిథి అధ్యాపకులు స్రవంతి,సతీష్,రాజు,దేవేందర్, ఇస్సాక్,బల్గూరు రాజు,వసీమా తదితరులు పాల్గొన్నారు.



# అమరుల ఆశయ సాధనకై పోరాడుదాం

**మన సాక్షి గొంతుక నవంబర్ 5 ( గంగారం)**

నవంబర్ 1 నుండి 9 వరకు జరుగు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా మంగళవారం రోజున గంగారం మండలం కోమట్లగూడెం లో కామ్రేడ్ గోగ్గేల లక్ష్మన్న , ఈసం జనార్ధన్, జనగం నారాయణ, పడిదల శ్రీను, కుంజా ఎర్రన్న, గంగారం మండల కేంద్రంలో అమరుడు కామ్రేడ్ పెద్ద బూర్క వెంకటన్న సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కొత్తగూడ మండలం మాజీ ఎంపీపీ, ఇర్పా బాబురావు, పూనెం లక్ష్మీనారాయణ,పూనం రామన్న,ల స్తూపాలపై ఎర్రజెండాలు ఎగరవేసి విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బూర్కా వెంకటయ్య సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు మాట్లాడుతూ భారత విప్లవోద్యమంలో భూమికోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం ప్రాణాలర్పించి అమరులైనారు అని అందులో భాగమే గోదావరి లోయ పరివాహక ప్రాంతంలో కామ్రేడ్ చంద్రపుల్లా రెడ్డి నాయకత్వాన నిర్మించిన గోదావరిలోయ ప్రతిఘటన పోరాటం అనేక మంది విప్లవవీర కిశోరాలు ఏజెన్సీ ఆదివాసి మారుమూల ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో భాగస్వాములై వారి చివరి శ్వాస వరకు నిస్వార్థంగా ప్రజల కోసం పనిచేసి అమరులు అయ్యారని వారు అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని నూతన ప్రజాస్వామిక విప్లవోద్యమంలో పురోగమిస్తూ అమరుల ఆశయ సాధనకై ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఈక రవికుమార్,ఈసం కాంతారావు, పెద్ద స్వామి, సమ్మయ్య, నరేష్, తాళ్ల కొమిరెల్లి, మల్లయ్య, జనగం వెంకన్న, మేడ సమ్మక్క, గొగ్గెల లక్ష్మి, గుండగాని జనార్ధన్, సమ్మక్క, మధుకర్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.



# నేడే పాఠశాల స్థాయి చేకుముకి సైన్స్ పోటీలు

## జవివే జిల్లా అధ్యక్షులు రవీందర్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చేకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ లను 4 అంచెలలో నిర్వహించనున్నామని లలమొదట పాఠశాల స్థాయి పోటీలను నవంబర్ 7 వ తేదీన జిల్లాలోని ప్రభుత్వ,ప్రైవేట్ లలో 8,9,10 వ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ నిర్వహించనున్నామని దీనికొరకు అన్ని పాఠశాలలకు ఇప్పటికే ప్రశ్నపత్రాలను పంపించడం జరిగిందని,అన్ని పాఠశాలల్లో 8 ,9,10 వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులు మండల స్థాయి పోటీలకు ఎంపిక చేయబడతారని జనవిజ్ఞాన వేదిక జనగామ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రవీందర్,ఉమాదేవి,చేకుముకి జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్ రావు తెలిపారు.చేకుముకి నిర్వహణకు సంభందించి ఏర్పాట్ల కొరకు నిర్వహించిన జూమ్ సమావేశంలో జిల్లా బాధ్యులు,మండల కన్వీనర్లు పాల్గొని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆకుల శ్రీనివాస రావు,శ్రీనాథ్,లక్ష్మణ్ జీ ,మల్రెడ్డి,శోభన్,బాలరాజు, నరసింహారావు,సత్తయ్య,శ్రీనివాస్ ,నీలకంఠం,వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు సెంటర్ ను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. బచ్చన్నపేట మండలంలోని కొడువటూరు ఐకెపి సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన అడిషనల్ కలెక్టర్,అనంతరం ఐకెపి సెంటర్ ఆవరణలో ఉన్న ధాన్యం రాశులను పరిశీలించారు,కమిటీ వారి ద్వారా తేమ కొలిచే యంత్రంతో తేమను మరియు ఇప్పటివరకు కొనుగోలు



రికార్డులను పరిశీలించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని రైతులతో మాట్లాడివారు కొనుగోలు టోకెన్ ప్రకారం సజావుగా సకాలంలో జరుగుతుందని అడిషనల్ కలెక్టర్ కి రైతులు తెలిపారు, అలాగే దొడ్డు ధాన్యం సన్న ధాన్యం రికార్డులను కొనుగోలు చేసే ప్రాంతమును సందర్శించి ఆన్లైన్ చెల్లింపు విధానం ఓపిఎంఎస్ డాటా ఎంట్రీ ని ఐరిష్ ద్వారా చెల్లింపు విధానము ఉంటుందని పూర్తిస్థాయి రికార్డులు మెయింటెనెన్స్ ఆన్లైన్ ప్రాసెస్ ఐరిష్ విధానం ఓపిఎంఎస్ చాలా బాగుందని కొనుగోలు కమిటీ నిర్వాహలను సెంట్రించార్జి సత్యనారాయణ సిసిని అభినందించారుఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రకాష్ రావు, డీటీలు మరియు రైతులు కొనుగోలు కమిటీ నిర్వాహకులు గంగం వాని బండ నిర్మల మహేశ్వరి పాల్గొన్నారు.

# బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఏం బాలయ్య

## ఘనంగా సన్మానించిన సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నర్రా గిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. యాదగిరి,ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడ అన్నెపు ప్రభు

**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

శంషాబాద్ మండలం నుంచి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన ఏం బాలయ్య గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి నర్రా గిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్. యాదగిరి, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అన్నెపు ప్రభు ముదిరాజ్ పాల్గొని బాలయ్య గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంలో ఏం బాలయ్య గారు మాట్లాడుతూ, "రాజకీయంగా, ప్రభుత్వ పరంగా బీసీలకు రావలసిన హక్కులను కాపాడేందుకు నేను ఎల్లప్పుడూ ముందుంటాను. వారి సమస్యలను పరిష్కరించేందుకు సదా అందుబాటులో ఉంటాను. నన్ను ఈ స్థాయిలో ఎన్నుకున్నందుకు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.



# పత్తి కి మద్దతు ధర అందించాలి

## కుంటి సాకులతో తేమ పేరుతో రంగుమారిందంటున్న సిసిఅధికారులు

## బీసీ సంక్షేమ సంఘం జనగాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని కొనుగోలులో కుంటి సాకులతో తేమ పేరుతో రంగు మారిందని సిసిఐ అధికారులు నిర్లక్ష్యపు సమాధానం చెప్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జనగాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్ర వీరస్వామి వాపోయారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పత్తి అమ్ముకోవడానికి మిల్ కు వెళ్తే సీసీఐ అధికారుల నిర్లక్ష్యంతో దిక్కుతోచని స్థితిలో రైతులు పత్తిని ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముతున్నారు.ప్రైవేట్ వ్యాపారస్తులు ఇదే అదునుగా చూసుకొని మార్కెట్లో 7000 పై ధర ఉంటే కొన్ని కాటన్ మిల్లులలో మాత్రం 6 వేల నుండి 6200 కు మించి ధర చెల్లించడం లేదన్నారు.అలాగే 2 శాతం కమిషన్,అన్లోడింగ్ చార్జీల పేరుతో రైతులను నిలువు దోపిడి చేస్తున్నారన్నారు.రైతుల దగ్గర కొన్ పత్తిని మళ్లీ తిరిగి సీసీఐకి అమ్మిన దాఖలాలు గతంలో ఉన్నాయని,కాటన్ మిల్లుల యజమానులు అందరూ సిండికేట్ అయ్యి రైతులను నష్టపరుస్తున్నారన్నారు.సీసీఐ అధికారులు నిర్లక్ష్యం వీడి ప్రతి రైతు తెచ్చిన పత్తిని కొనుగోలు చేయాలని,రైతులు పత్తి పండించిన పంట అకాల వర్షాలు,పత్తి తీత లో కూలీల కొరత వల్ల ఈ సంవత్సరం పత్తి రైతులు తీవ్రంగా నష్టోతున్నారని,ఇప్పటికైనా సీసీఐ అధికారులు స్పందించి మార్కెట్ తెచ్చిన ప్రతి రైతు వద్ద పత్తిని కొనుగోలు చేయాలి లేనిచో పెద్ద ఎత్తున ఆందోళనలో ధర్నాలు చేస్తామని డిమాండ్ చేశారు.అలాగే ప్రైవేట్ వ్యాపారస్తులు మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.



# ప్రమాదవశాత్తూ నీట మునిగి మహిళా మృతి...

**మన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి** ప్రమాదవశాత్తూ కుంటలో మునిగి ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామ శివారులో బుధవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...పాపన్నపేట గ్రామానికి చెందిన ఉప్పరి భవాని(36) కొన్నేళ్లుగా మండల పరిధిలోని లక్ష్మీనగర్ లో కూలీ పనులు చేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు.భవాని ఈ నెల 4న ఇంటి నుండి బయటకు వెళ్ళింది.గ్రామ శివారులో ఉన్న కొత్తకుంట వద్ద బట్టలు ఉతికేందుకు వెళ్లి ప్రమాదవశాత్తూ నీట మునిగి మృతి చెందింది.తిరిగి ఇంటికి రాకపోయేసరికి భవాని అపుడపుడు గాంధీ ఆస్పత్రికి వెళ్లి అక్కడే ఉండి మందులు తీసుకొని వచ్చేది.దీంతో ఆస్పత్రికి వెళ్ళిందేమో అనుకున్నారు.బుధవారం ఉదయం గ్రామ శివారులోనీ కొత్తకుంట వద్ద నీటిలో మహిళా మృతదేహం అటుగా వెళ్లిన వారికి కనిపించింది.వారు పోలీసులకు సమాచారం అందించారు.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు.భవానిగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.మృతురాలి అన్న నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.







# హిందూ సంఘాల పిలుపుతో శంషాబాద్ బంద్ ర్యాలీ

## శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్శంషాబాద్ లో బంద్ కు మద్దతు తెలిపిన శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్

**మన సాక్షి గొంతుక / రంగా రెడ్డి జిల్లా,శంషాబాద్**

మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్పోర్ట్ కాలనీలో గల హనుమాన్ దేవాలయంలో గుర్తు తెలియని వ్యక్తులు నవగ్రహ విగ్రహాలను ధ్వంసం చేసిన సంఘటనతో ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హిందూ సంఘాలు, రాజకీయ నాయకులు ఈ ఘటనను వ్యతిరేకిస్తూ అక్కడికి చేరుకుని నిరసన తెలిపారు. విశ్వహిందూ పరిషత్ ఈ ఘటనను ఖండిస్తూ బుధవారం శంషాబాద్ బంద్‌కు పిలుపునిచ్చింది.ఈ పిలుపుకు స్పందించి బుధవారం రోజున శంషాబాద్ బస్టాండ్ నుండి ప్రారంభమైన ర్యాలీలో వందలాది హిందూ బంధువులు పాల్గొన్నారు. జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించగా, ఈ ర్యాలీకి మద్దతుగా శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ





ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్,ముదిరాజ్ సంఘం నాయకులు కూడా పాల్గొన్నారు.పోలీసులు ర్యాలీ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రత్యేక బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశారు. విహెచ్పి మరియు బజరంగ్ దళ్ పిలుపు మేరకు శంషాబాద్ లోని దుకాణదారులు స్వచ్ఛందంగా తమ దుకాణాలను మూసివేశారు.అధ్యక్షుడు మనోజ్ ముదిరాజ్ మాట్లాడుతూ, "మంగళవారం ఎయిర్పోర్ట్ కాలనీలో నవగ్రహాలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ దాడికి బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము. తరచూ హిందూ దేవాలయాలపై ఇలాంటి దాడులు జరుగుతుండటంతో, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని" ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణం కావొద్దూ...

**మన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి**




రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాలకు కారణమైతే చర్యలు తప్పవని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.బుధవారం ఆయన యూసుఫ్ పేట వద్ద ధాన్యం ఆరబోసిన రైతులతో మాట్లాడుతూ...రైతులు తమ ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు.రాత్రివేళ ధాన్యం కుప్పలపై నల్లని టార్ఫాలిన్ కప్పి ఉంచడం వల్ల అవివాహనదారులకుకనిపించకపెద్దప్రమాదాలుజరిగేఆస్కారం ఉందన్నారు.వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వేరే చోట ధాన్యం ఆరబోసుకోవాలన్నారు.ధాన్యం కుప్పల వద్ద ప్రమాదాలుజరిగితే చర్యలు తప్పవన్నారు.రైతులు సహకరించాలని సూచించారు.కానిస్టేబుళు బస్వరాజు, నర్సింలు, ప్రవీణ్, తదితరులున్నారు.

# వివిధ గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

మన సాక్షి గొంతుక న్యూస్మహమ్మదాబాద్ నవంబర్

మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని చౌదర్ పల్లి, మంగంపేట, ముక్కర్ల బాద్,జూలపల్లి, దేశాయి పల్లి, గ్రామాలలో బుధవారం ఐకెపి ద్వారా వరి కొనుగోలు కేంద్రాలను పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేయం.నారాయణ,మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా నాయక్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు ముకుందం, మండల వ్యవసాయ అధికారి నరేందర్ ఏ ఈ ఓ నికిత, ఏ పి ఎం సునీత, సిసి ఇందిరా, స్థానిక





నాయకులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేయం.నారాయణ అన్నారు.రైతుల భాగస్వామ్యం, ఆశీస్సులతోనే కాంగ్రెస్ పాలన కొనసాగుతోందని చెప్పారు. ఏ గ్రేడ్ వడ్లకు రూ/- 2 320, బి గ్రేడ్ కు రూ/-2,300 అదనంగా సన్న వడ్లకు అదనంగా 500 బోనస్ ప్రభుత్వం ఇస్తుందని అన్నారు.

# అమెరికా అధ్యక్షుడుగా గెలిచిన డోనాల్డ్ ట్రంప్

## డోనాల్డ్ ట్రంప్ విగ్రహానికి పూలమాలలు, పాలభిషేకంకొన్నే గ్రామంలో సంబరాలు

మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలంఅమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ గెలవడంతో జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు. ట్రంప్ విగ్రహానికి పాలాభిషేకం చేసి ,పూలదండ వేసి పూలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ అభిమాని బొడ్డు ప్రవీణ్ మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ గెలవడం సంతోషకరమైన విషయం అని అన్నారు. వారికి తెలుగు ప్రజలపై అభిమానం ఎక్కువ అని, అక్కడ ఉన్న తెలుగు ప్రజలకు వారి సహకారాలు ఎప్పటికి ఉండాలని కోరారు. గతంలో బుస కృష్ణ ట్రంప్ అభిమానిగా కొన్నే గ్రామంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. అతను ఇప్పుడు మనం మధ్యలో లేకపోవడం బాధాకరమైన విషయమని అతను ఉండుంటే ఎంతో సంతోషపడే వారిని అన్నారు. ఈ సందర్భంగా ట్రంప్ కు తెలంగాణ రాష్ట్రం కొన్నే గ్రామం నుండి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అంబాల ఆగయ్య, శ్రీకాంత్, తాటికొండ నరసింహ చారి, యాట రమేష్, మాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలగిరి మండలం లో

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి

**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున** సాగర్ నియోజకవర్గం నాగగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలో సబ్ మార్కెట్ యార్డు నందు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నాగార్జున సాగర్ శాసన సభ్యులు శ్రీ కుందూరు జయ వీర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలనలో సన్న రకం ధాన్యానికి 500/- బోనస్ ఇస్తుందన్నారు. ప్రతి ఐకెపి సెంటర్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి,మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు లాలు నాయక్,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్,మండల యూత్ అధ్యక్షులు అనుముల అంజి,డైరెక్టరు పాండు నాయక్, రాములు నాయక్, మంగమ్మ,మండల నాయకులు శాగం రాఘవ రెడ్డి,శౌరి నాయక్, కత్తి యాదగిరి రెడ్డి,వెంకన్న,బద్రి నాయక్,హచ్చు నాయక్,నగేష్ నాయక్,శ్రవణ్ కుమార్ రెడ్డి,వెంకటేశ్వర్లు,నారాయణ రెడ్డి,హరి నాయక్, శ్రీధర్ రెడ్డి,బొమ్మ సాయి,పాండు రంగా,రాజు సూరి,నాగ నాయక్,శంకర్ నాయక్, కృష్ణ, రాజోలు, మోతి,సర్దార్,నరేష్,తదితరులు పాల్గొన్నారు.








# నూతన వధూవరులను

## ఆశీర్వదించిన.నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతి నిధి లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం



నల్లగొండ జిల్లా:నాగార్జునసాగర్ నియోజకవర్గంఅనుముల మండలం,తిమ్మాపుర గ్రామం హాలియా లక్ష్మి నర్సింహా గార్డెన్స్.నందు తిమ్మాపురం గ్రామ వాస్తవ్యులు ఇసురాది లింగయ్య యాదవ్ కుమారుడు కోటేష్ యాదవ్ - అనూష ల వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి వీరితోపాటు తిరుమలగిరి(సాగర్) మండల బి.ఆర్.యస్ మాజీ అధ్యక్షుడు బీవి రమణ రాజు,బి.ఆర్.యస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగెండ్ల వెంకట్ రెడ్డి,సీనియర్ నాయకులు భిక్ష నాయక్,టి.ఆర్.యస్.వి రాష్ట్ర కార్యదర్శి చల్లా కోటేష్ యాదవ్,బాంగారి యాదవ్,నడ్డి మల్లయ్య యాదవ్,ఆవుల శ్రీనివాస్తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే పై ఎలాంటి అపోహలు వద్దు

## రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్లశ్రీధర్ బాబు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/శంకర్‌పల్లి: సమగ్ర కుటుంబ సర్వే పై ఎలాంటి అపోహలు వద్దని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.బుధవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి 9 వ వార్డు భవాని నగర్ కాలనీలో సామాజిక, ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ,కుల సర్వేను చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేతోరేషన్ కార్డులు,ఆరోగ్య శ్రీ కార్డులు పోతాయని ప్రజల్లో అపోహలు ఉన్నాయని,అలాంటిది ఏమి ఉండదని ఐటీ ఇండస్ట్రీస్ మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం రాజకీయ,సామాజిక,ఆర్థిక,విద్య, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు ఈ సర్వే చేపడుతున్నామని వెల్లడించారు.ప్లానింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సర్వేలో ప్రతి 150 ఇండ్లకు ఒక ఎన్యుమరేటర్ ను నియమించామని చెప్పారు.ఈ సర్వే ఆధారంగా అన్ని వర్గాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించి ముందుకెళ్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి పామెన భీమ్ భరత్,కలెక్టర్ నారాయణ రెడ్డి,అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్,మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి, కౌన్సిలర్లు,మండల,మున్సిపల్ నాయకులు పాల్గొన్నారు.




# ఆదర్శ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: శంకర్‌పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలను బుధవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల వివరాలు తెలుసుకున్నారు.పాఠశాల పరిశుభ్రత గురించి ఆరా తీసి,పాఠశాల పరిశుభ్రతలో శ్రద్ధ వహించాలని సూచించారు.తరగతి గదులను సందర్శించి, విద్యార్థులకు తగిన సలహాలు, సూచనలు చేశారు.తరగతి గదులలో ఉన్న ప్యానల్ బోర్డులను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.పాఠశాలలో గ్రంథాలయాన్ని అభివృద్ధి పరచుకోవడానికి లక్ష రూపాయల విలువ గల పుస్తకాలను ప్రభుత్వం నుండి అందజేస్తానని తెలియజేశారు.పాఠశాలలో గల క్రీడా స్థల అభివృద్ధికి, క్రీడ సామాగ్రికి రూ 5 లక్షలు విరాళంగా ఇప్పిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్,చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ,తహశీల్దార్ సురేందర్,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్,ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# 9 మంది రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక

## తెలంగాణ ఆదర్శ పాఠశాల టేక్మాల్

మన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి టేక్మాల్ మండల కేంద్రమైన తెలంగాణ ఆదర్శ పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు 5వ తేదీ నాడు చేగుంట మండలంలో జరిగిన ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ రగ్బీ పోటీలలో విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు అండర్14 విభాగంలో, ప్రవశ్రీ, అండర్ 14 బాలుర విభాగంలో, నందు, అండర్ 17 బాలుర విభాగంలో,భాను ప్రసాద్, అండర్ 19 బాలికల విభాగంలో తనుజశ్రీ సింధు శ్రావ్య అనుష అండర్ 19 బాలుర విభాగంలో, డి.క్రిష్ణ, వేణుగౌడ్, హర్షవర్ధన్ గౌడ్, ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ సుంకల సాయిలు వ్యాయామ ఉపాధ్యాయుడు నర్సింలు తెలిపారు ఈ సందర్భంగా పార్థసారధి రమేష్ షాకీర్ సిద్దయ్య అన్వేష్ సతీష్ భారతి చంద్రలేఖ సంధ్య ప్రసన్న రజిత శ్రావణ సంధ్య నవనీత ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు



# పేద కుటుంబానికి సహాయం చేసిన పెరుమాండ్ల సురేష్

మన సాక్షి గొంతుక,/రంగా రెడ్డి జిల్లా బ్యూరో తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పెరుమాళ్ళ రమేష్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భార్య, ఇద్దరు పిల్లలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ బాధాకర పరిస్థితిని గమనించిన తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ బీఈడి ., శతాబ్ది టౌన్ షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డిని ఆ కుటుంబానికి ఆర్థిక సాయం చేయవలసిందిగా కోరారు.తక్షణమే స్పందించిన శ్రీనివాస్ రెడ్డి గారి ప్రోత్సాహంతో సురేష్ గారు మృతుడి కుటుంబానికి 3000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబానికి ధైర్యం చెప్పి, మరింత నిబద్ధతతో వారికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల వాసు, నారాయణ, సాయిబాబా, అశ్వ శ్రీను, మైసయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి వ్యాఖ్యలను తీవ్రంగా

## ఖండించిన నేతకాని మహర్ సంక్షేమ సంఘం నాయకులు



మన సాక్షి గొంతుక, నవంబర్ 06. (చెన్నూర్)చెన్నూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట్ స్వామి గారు నేతకానిల ను మాల నేతకానిలుగా మార్చాలి అనడాన్ని పూర్తిగా ఖండిస్తూ. భీమారం మండల కేంద్రంలోని, స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన. నేతకాని మాహర్ సంక్షేమ సంఘం నాయకులు, ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్ ఆదేశాల మేరకు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కామెర శ్రీనివాస్, మాట్లాడుతూ.. స్థానిక చెన్నూరు ఎమ్మెల్యే నేతకానిలను చిన్న చూపు చూస్తున్నారని నేతకానిలను మాల నేతకానిలుగా గుర్తించాలి. అని అనడాన్ని పూర్తిగా ఖండిస్తూ నేతకాని మాహర్ సంక్షేమ సంఘం నుండి పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గెలిచే వరకు నేతకానిల పాట పాడి గెలిచినంక నేతకానిలను విస్మరించడమే కాకుండా తెలంగాణలో 20 లక్షల పైబడిన నేతకాని లకు నేతకానిప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాజధాని హైదరాబాదులో స్థానిక నేతకాని భవనం కట్టిస్తామని సంవత్సర కాలం అవుతున్నప్పటికీ, ఈ హామీలను నెరవేర్చక పోగా నేతకానిల అస్తిత్వంపై దెబ్బతీయడానికి ప్రయత్నం చేస్తున్నాడం సరైనది కాదని, ఇప్పటికైనా నేతకానిల పట్ల చిన్నచూపు చూడడం మనని పక్షంలో నేతకానిలు చూస్తూ ఉండరని స్థానికంగా ఎమ్మెల్యే ని అడ్డుకోవడం, జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో "నేతకాని మాహర్ సంక్షేమ సంఘం"రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కామెర శ్రీనివాస్, మండల మాజీ అధ్యక్షులు అనపర్తి తిరుపతి, రాష్ట్ర యువజన అధ్యక్షులు అనపర్తి యువరాజు, నియోజకవర్గ యువజన అధ్యక్షులు కుమ్మరి సంతోష్, యువజన నాయకులు, డోర్కే మోహన్ గారు, స్థానిక మహిళలు మరియు నేతకాని కుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేతకాని సమాజానికి ఎమ్మెల్యే వివేక్ క్షమాపణ చెప్పాలి

సాక్షి గొంతుక, నవంబర్ 06 (చెన్నూర్మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిన్న ఎస్సీ



కులగణలో భాగంగా చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, చేసిన మాల నేతకాని, అనే విషయాన్ని తీవ్రంగా ఖండిస్తూ, నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జుమ్మిడి గోపాల్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే వివేక్ మాట్లాడిన మాటలు తక్షణమే వెనక్కి తీసుకోవాలి మాల వేరు నేతకాని వేరు పెద్దపల్లి పార్లమెంటులో ఉన్న నేతకాని కులాస్తులను ఓట్లని, వాడుకొని రాజకీయంగా, ఎదిగి ఇన్ని సంవత్సరాలుగా, రాజకీయ చేస్తూ మా జాతిని అవమనపరిచిన, ఎమ్మెల్యే వివేక్ తక్షణమే క్షమాపణ చెప్పాలని అన్నారు. అయ్యా వివేక్ గారు ఇప్పుడు ఇలా మాట్లాడడం సిగ్గుచేటుగా ఉంది, నేతగాని, సమాజానికి రాజకీయ అవకాశాలు లేకుండా చేస్తున్నారు, అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# అల్యూమినియం, కాపర్ వైర్ల దొంగతనాలపై చాకచక్యంగా

## విచారణ - నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరోసైబరాబాద్ సీపీ, డీసీపీ శంషాబాద్, ఆడిషనల్ డీసీపీ షాద్ నగర్, మరియు ఏసీపీ రంగస్వామి పర్యవేక్షణలో, అల్యూమినియం వైర్లు, కాపర్ వైర్లు, ఇనుప సామానులు దొంగతనం చేస్తున్న నలుగురు నిందితులను శంషాబాద్, షాద్ నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ నేపథ్యంలో షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. రాత్రి వేళల్లో వెంచర్లలోని ఎలక్ట్రిక్ పోల్స్ నుంచి అల్యూమినియం, కాపర్ వైర్లు, ఇనుప సామానులను దొంగతనం చేస్తున్న కేసులో, సీసీఎస్ శంషాబాద్ సీఐ పవన్ అండ్ టీం, షాద్ నగర్ సీఐ విజయ్ కుమార్, డీఐ





వెంకటేశ్వర్లు అండ్ టీం ముమ్మరంగా విచారణ జరిపి, నిందితులను పట్టుకున్నారు.నిందితులు:1. కట్ట శ్రీనివాస్ – పాల్మకుల గ్రామం2. కాకునూరి శ్రీకాంత్ – పెద్ద తుప్రా గ్రామం3. బానోత్ రాజు – మహేశ్వరం మండలం, పెద్దమ్మ తండా4. దిల్వర్ – పాల్మకులనిందితుల నుంచి 12,50,000 రూపాయల నగదు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై సైబరాబాద్ పరిధిలోని వేర్వేరు పోలీస్ స్టేషన్లలో మొత్తం 17 కేసులు నమోదయ్యాయని అధికారులు తెలిపారు.ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సీసీఎస్ శంషాబాద్ టీం మరియు షాద్ నగర్ పోలీస్ స్టేషన్ టీంను రివార్డులతో సత్కరించడం జరిగింది. ఈ కార్యాచరణలో సీసీఎస్ శంషాబాద్ సీఐ పవన్, ఎస్సై అవినాష్, షాద్ నగర్ సీఐ విజయ్ కుమార్, డీఐ వెంకటేశ్వర్లు, క్రైమ్ ఎస్సై శరత్ కుమార్, మరియు సిబ్బంది మోహన్, కరుణాకర్, జాకిర్, రాజు, రఫీ, మహేందర్ కుమార్, నవీన్, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



# దీపారాధన మరియు ఆకాశ దీపోత్సవం

మన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి



ఏడుపాయల వన దుర్గ భవాని దేవస్థానం నందు కార్తీక మాసం పురస్కరించుకొని ప్రదోషకాలం పూజ అనంతరం మరియు దీపారాధన మరియు ఆకాశ దీపోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ 10,000 రూపాయల ఆర్థిక సాయం

మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరోకడ్తాల్ మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం మరణించిన అశోక్, ఎక్వాయి పల్లి గ్రామపంచాయితీలో మరణించిన ఏదుల అలివేలు కుటుంబాలను రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పరామర్శించారు. మృతదేహాలకు నివాళు లర్పించి, ప్రతీ కుటుంబానికి 5000 రూపాయలు చొప్పున రెండు కుటుంబాలకు మొత్తం 10,000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ ఎంపిటిసి లచ్చి రామ్ నాయక్, ఏఎంసి డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు చందోజి బిక్షపతి, వెంకటేష్, లక్ష్మణ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.





# కష్టపడ్డ వారికే పదవులు వస్తాయి

## సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి

## వంద సభ్యత్వాలు చేసిన వాల్లకు సన్మానంచేసిన

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుపాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిఅందె బాబయ్య



మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరోకొత్తూరు మండలం లోని బిజెపి వంద సభ్యత్వాలు పూర్తి చేసిన వారికి సన్మాన కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షులు మంగలి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య పార్లమెంట్ కో కన్వీనర్ అండాపురం నర్సింహా గౌడ్ హాజరయ్యారు.కోత్తూరు మండలం లోని వందకు పైగా బిజెపి సభ్యత్వాలు పూర్తి చేసిన నాయకులకు, కార్యకర్తలకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య వారిని శాలువాతో సన్మానించారు.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూప్రతి పోలింగ్ బూత్‌లో రెండు వందల సభ్యత్వాలు పూర్తి చేయాలని అన్నారు. ప్రజలు రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత కలిగి ఉండటంతో, ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ లో కష్టపడ్డవారికి పదవులు వస్తాయని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలవాలంటే అత్యధిక సభ్యత్వాలు సాధించి, క్రియాశీలక సభ్యులుగా చేరాలని సూచించారు.అందె బాబయ్య మాట్లాడుతూసభ్యత్వం ముగిసే సమయం దగ్గర పడింది కాబట్టి, సభ్యత్వం చేయని ప్రతి కార్యకర్త త్వరలో వంద సభ్యత్వం పూర్తి చేసి క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాలని అన్నారు. రంగారెడ్డి జిల్లా లోనే షాద్ నగర్ లో అత్యధిక సభ్యత్వం నమోదు చేయబడిందని వెల్లడించారు.నర్సింహా గౌడ్ మాట్లాడుతూ సభ్యత్వం ముగిసే నాలుగు రోజుల్లో, ఇంకా వంద సభ్యత్వం పూర్తి చేయని వారు త్వరలో పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మోహన్ సింగ్, ఇస్నాతి శ్రీనివాస్, బిజెపి సభ్యత్వ ప్రముఖులు బావండ్ల మాణిక్యం, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, జొల్ల కుమార్, గణేష్, అంబటి శ్రీశైలం, ఎమ్మె వెంకటేష్, నర్సింహా, మధుసూదన్, మహేష్, ప్రశాంత్, ఇంద్రాసెనా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీను, శ్రీనివాస్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇచ్చిన మాట నిలబెట్టిన రాహుల్ గాంధీకి బీసీల మద్దతు

### సమగ్ర కుల సర్వేతో బీసీలకు పెరుగుతున్న రాజకీయ ప్రాతినిధ్యం



మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో
తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ ఇచ్చిన బీసీ కులగణన హామీని నిలబెట్టుకోవడంపై బీసీలంతా రుణపడి ఉంటారని, రాహుల్ గాంధీకి పట్ల కృతజ్ఞతాభావంతో ఉన్నామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వీరమొని దేవేందర్ ముదిరాజ్ ప్రకటించారు. మంగళవారం హైదరాబాద్ బోయిన్‌పల్లిలో గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో జరిగిన కులగణనపై సదస్సులో రాహుల్ గాంధీ పాల్గొని ఈ సర్వేను బీసీల సామాజిక న్యాయం సాధనగా అభివర్ణించారు. దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, బీసీలకు పెరుగుతున్న రాజకీయ ప్రాతినిధ్యం మరియు వెనుకబడిన తరగతులకు ఉపాధి అవకాశాల కల్పనలో ఈ సర్వే ప్రధాన పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు న్యాయం చేయాలన్న రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, పీసీసీ మరియు ప్రజా ప్రతినిధులందరికీ బీసీ వర్గాల తరఫున దేవేందర్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలియజేశారు

# దనసిరి చైతన్యను 24 గంటల్లో అరెస్టు చేసి రిమాండ్ కు పంపిన

## మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్



మన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి మెదక్ పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద సోమవారం ఉదయం దివ్య కృప పై జరిగిన హత్యాయత్నం చేసిన నిందితుడు దనసిరి చైతన్యను 24 గంటల్లో అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం 6 గంటలకు పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు . డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఇంస్టాగ్రామ్ లో 2022 నుంచి దివ్య కృప తో పరిచయం చేసుకుని ప్రేమ పేరుతో వేధించడంతో అమ్మాయి అతడిని దూరం ఉంచడంతో ఆ కోపంతో హత్య యత్నానికి పాల్పడినట్లు డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. నిందితుడు మెదక్ పట్టణం బస్టాండ్ లో పట్టుకోవడం జరిగిందని తెలిపారు. నిందితుడు వద్ద సెల్ఫోన్ మరియు రక్తపు మరకలు అంటిన షర్టును స్వాధీన పరచుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ అమ్మాయిలు తెలియని వారితో ,పరిచయం లేని వారితో, ఇన్స్టాగ్రామ్ లో ఇతర సామాజిక మాధ్యమాలలో సమాచారం పంచుకోవద్దని సూచించారు పరిచయం లేని వ్యక్తులకు ఫోటోలు వ్యక్తిగత సమాచారం ఇవద్దన్నారు. అమ్మాయిలు ఎవరైనా ఆకతాయిలు ఫోన్లో గాని ఎక్కడైనా కానీ బస్టాండ్ వద్ద గాని వేధించినట్లు గుర్తిస్తే వెంటనే షీ టీంకుకాని, 100 కాల్ గాని స్థానిక సీఐ నెంబర్ గాని ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. కాలేజీ పరిసరాల్లో విద్యార్థులు వేధిస్తున్నట్లయితే ప్రిన్సిపాల్ దృష్టికి తేవాలన్నారు.

## పాపన్నపేట లో సమగ్రంగా సర్వే జరగాలి



మన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నదని, అందువలన తప్పు సమాచారం ఇవ్వకుండా సరైన సమాచారాన్ని ఇస్తే భవిష్యత్తులో ఈ సమాచారం వివిధ సంక్షేమ పథకాలకు ఉపయోగపడేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు .జిల్లా వ్యాప్తంగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు ఈనెల 6 నుండి 8 వరకు ఇండ్లను సందర్శించి ఇండ్ల జాబితాను రూపొందించడం జరుగుతుందని, అనంతరం ప్రభుత్వం ఇచ్చే ఫామ్ ప్రకారం వివరాలను సేకరిస్తారన్నారు సర్వే ఫారంలో ఎన్యుమరేటర్లు ఎట్టి పరిస్థితులలో తప్పులు నింపవద్దని, ఏవైనా సందేహాలు ఉంటే సూపర్వైజర్ల ను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు .మూడు స్థాయిల్లో సర్వేను పర్యవేక్షించడం జరుగుతుందని, ఇందుకు సూపర్వైజర్లు, నియమించడం జరిగిందని, అన్నారు. ఇండ్ల జాబితా తయారీ సందర్భంగా..ఇంటిని సందర్శించినట్లుగా స్టిక్కర్ అతికించాలని చెప్పారు. సర్వే ఫారం లో పూర్తి వివరాలను నింపాలని , ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయడం జరుగుతుందని తెలిపారు.

## సామాజిక ఆర్థిక విద్య ఉపాధి

### రాజకీయ కుల గణన సమగ్ర ఇంటింటి సర్వే ప్రారంభం

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



మన సాక్షి గొంతుక: మంచాల రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో నిర్వహించిన కుల గణన సదస్సులో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న సామాజిక సర్వే భారతదేశానికే దిక్సూచి అవుతుందని అన్నారు.ప్రతి ఒక్కరు పాల్గొని సర్వే కి సహకరించాలని,త్వరలో పేద ప్రజలకు రేషన్ కార్డులు,అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు,రైతు బరోసా నిధులు వస్తాయని తెలిపారు.మంచాల మండలంలో లోయపల్లి,బోడకొండ,మంచాల కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రాంభించారు.రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది..సన్నాలకు 500 బోనస్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా మోసం చేసింది.త్వరలో రైతులకు పూర్తి స్థాయి రుణమాఫీ అవుతుందని ఆయన అన్నారు.ఆరుట్ల బుగ్గ జాతరపై మంచాల మండల ఎండీఓ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.దక్షిణ కాశిగా పేరుగాంచిన ఆరుట్ల బుగ్గ జాతరలో భక్తులకు ఎటువంటి ఆటంకాలు అసౌకర్యాలు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.జాతర జరిగే రోజులలో అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండాలి.జాతరకి వచ్చే భక్తులతో సమన్వయంగా ఉండాలి..మంచి సదుపాయాలు కల్పించి భక్తులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మన్ బర్ల మంగ జగదీష్ యాదవ్, ఆర్డీవో అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, పి ఎ సిస్ చైర్మన్ వెదిరి హనుమంత్ రెడ్డి,ఫ్రూట్ మార్కెట్ చైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, పాండురంగారెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మూలి బుచ్చమ్మ కుటుంబాన్ని

### పరామర్శించిన మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి

**-రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారికి అండగా ఉంటాం**

**-బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి**

**-క్షతగాత్రులకు వైద్య ఖర్చుల కోసం బిఎన్ఆర్ ట్రస్ట్ ద్వారా బి ఎన్ ఆర్ ట్రస్ట్ ద్వారా 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం**



మన సాక్షి గొంతుక :యాచారం రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రంలో సోమవారం రాత్రి డి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ ముందు కారు, ఆటో, ద్విచక్ర వాహనం ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ రోడ్డు ప్రమాదంలో నంది వనపర్తి గ్రామానికి చెందిన మూలి బుచ్చమ్మ పరిస్థితి విషమించడంతో నగరానికి తరలిస్తుండగా మార్గం మధ్యలో చనిపోయింది. మంగళవారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం దగ్గర మల్ రెడ్డి రంగారెడ్డి తనయుడు అభిషేక్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అభిషేక్ రెడ్డి మాట్లాడుతూ.. నాగార్జునసాగర్ మెయిన్ రోడ్ లో ఈ మధ్యకాలంలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని వారు అన్నారు. యాచారం మండల



పరిధిలోని ప్రజలు మర్రిగూడ మండలం, మాడుగుల మండలం, రైతుల పొలాల్లోకి పత్తి తీయడానికి వెళ్లి సాయంత్రం ఐదు గంటల వరకు ముగించుకొని రావాలని సూచించారు. ఆటోలో ఎక్కువమందిని ప్రయాణం చేయకూడదని ఆయన అన్నారు. రోడ్డు ప్రమాదంలో గాయాలైన కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. మూలి బుచ్చమ్మ కుటుంబానికి బిఎన్ఆర్ ట్రస్టు ఎల్లవేళలా అండగా ఉంటుందని ట్రస్ట్ చైర్మన్ బిల్లకంటి శేఖర్ రెడ్డి తెలిపారు. ట్రస్ట్ తరఫున 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, రామావత్ శ్రీనివాస్ నాయక్, రజిత రాజు నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మస్కు నరసింహ, మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ, అమృత్ సాగర్, మాజీ ఎంపిటిసి లక్ష్మీపతి గౌడ్, కొంగల జోగిరెడ్డి, మూడేడ్ల వెంకటరెడ్డి, పంది సుధాకర్ , ముచ్చర్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మురుగు నీటి ట్రాంక్ పైప్ లైన్ పనులు ప్రారంభం

**-కోటి రూపాయలతో మురుగు నీటి ట్రంక్ పైపులను పనులు**

**తుర్కయంజాల్ మున్సిపాలిటీ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య**

మనసాక్షి గొంతుక : తురకయంజాల్ బుదవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి సహకారంతో గత కొన్ని రోజుల నుండి వివిధ కాలనీల(రాజ్ రజింత్ ప్రైమ్ హోమ్స్ కాలనీ, నవభారత్ కాలనీ, ప్రగతి నగర్ కాలనీ ఫేస్ 3,సాయి ప్రియ నగర్ కాలనీ, వెంకటేశ్వర నగర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ) మధ్య ఉన్న ప్రధాన మురుగు నీటి సమస్యను పరిష్కరించుటకు సుమారు ఒక కోటి రూపాయలతో ఏర్పాటు చేస్తున్న మురుగు నీటి ట్రాంక్ పైప్ లైన్ పనులు ప్రారభించిన స్థానిక 22వ కౌన్సిలర్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ నాయక్, రాజు నాయక్, రాగ్యా నాయక్,వెంకటేష్ యాదవ్, వివిధ కాలనీ అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.



# నవంబర్ 23 న మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

## హాజరుకానున్న చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నల్గొండ జిల్లాఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు మాలలంతా తరలిరావాలని పిలుపు నవంబర్ 23న మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జిల్లా కేంద్రంలోని ఎస్ ఎల్ బి సి రోడ్డులో గల జూలకంటి ఇంద్ర రెడ్డి ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్గొండ జిల్లా చైర్మన్ లకుమల మధుబాబు తెలిపారు. నల్లగొండ పట్టణంలోని శాంతినగర్ లో గల మాల మహానాడు జిల్లా కార్యాలయంలో బుధవారం జిల్లా చైర్మన్ మధుబాబు అధ్యక్షతన జిల్లా కో చైర్మన్లు చింతపల్లి బాలకృష్ణ, అద్దంకి రవీందర్, సంద యాదగిరి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కన్వీనర్ రిటైర్డ్ ఎస్ఐ లింగం పిచ్చయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్నమల్ల అనిల్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్లో జరగబోయే మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరుకానున్నారని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితిరాష్ట్ర కమిటీ చైర్మన్ జి. చెన్నయ్య, కో చైర్మన్లు తాళ్లపల్లి రవి, మేక వెంకన్న, ఎర్రమళ్ళ రాములు, రాజు వస్తాద్, బూర్గుల వెంకటేశ్వర్లు, కర్దం కిషన్, బేరా బాలకిషన్, మంచాల లింగస్వామి, చెరుకు రామచందర్, గోపోజ్ రమేష్ బాబు, వినోద్, మంత్రి నరసింహ, కనకరాజు, జంగ శ్రీను, గద్దె శ్రీను, నాను, కో చైర్మన్ ల బృంద%శీ%, నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ ఏ కుల రాజారావు, మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఫౌండర్ చైర్మన్ నేతకానినరేష్ హాజరుకానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాడ సమితి నల్లగొండ జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు గారు మాట్లాడుతూనవంబర్ లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ మాలలంతా ఐక్యంగా ఉద్యమం చేస్తూ ప్రభుత్వాలకు, వర్గీకరణ మద్దతుదారులకు చెంపపెట్టుగా నల్లగొండ జిల్లాలో జరిగే మాల, మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం కు మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు, మాల ఉద్యోగస్తులు, కవులు, కళాకారులు, అధిక సంఖ్యలో పాల్గొని వర్గీకరణ వ్యతిరేకించి ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు చింతపల్లి లింగమయ్య, జిల్లా కమిటీ సభ్యులు భోగరి అనిల్, పురం వేణు, ఎంప్లాయిస్ కల్చరల్ సెక్రెటరీ ఈసం యాదగిరి, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ నియోజకవర్గ కన్వీనర్ రొయ్య కిరణ్, నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ ముడుసు బిక్షం, నల్లగొండ నియోజకవర్గ కో కన్వీనర్ అన్నిమల లింగస్వామి, గుర్రంపూడ్ మండల కన్వీనర్ ముసుకు పృథ్వి, నల్లగొండ పట్టణ కన్వీనర్ గండ మల్లవిగ్నేష్, కనగల్ మండల కో కన్వీనర్ నితీష్, తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ, ఎమ్మెల్యే చొరవతో ఎల్ఈడి లైట్లు మంజూరు

## యాచారం మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్

మన సాక్షి గొంతుక: యాచారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి (ఎంపీ నిధులతో) ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చొరవతో ఎల్ఈడీ లైట్లు మంజూరు అయ్యావని యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని మాల్ గ్రామపంచాయతీకీ 28 ఎల్ఈడి లైట్లు మంజూరు చేశారు. ఎల్ ఈ డి లైట్లను గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బందితో వాడ వాడలో బిగించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎలక్ట్రిషన్ దాసరి యాదయ్య, ఎస్ఎంసి చైర్మన్ గుడు గుంట్ల కృష్ణ, ముద్దం శ్రీనివాస్, మెట్టు బుచ్చయ్య, ఎలుక పెలి రాజు, మచ్చ ఐలయ్య, గిరి ముత్యాలు, చిన్నొల జంగయ్య, యాపర్ల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# శాంతమ్మ మృతి పట్ల సంతాపం

## తెలిపిన వెంకటేశ్వర్ రెడ్డి ..

మన సాక్షి గొంతుక:గుర్రంపోడు.

మండలంలోని జునూతల గ్రామం లో గుర్రం శాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందింది సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి మృతదేహనికి పూలమాసలు వేసి నివాళి అర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంచర్ల జగదీశ్వర్ రెడ్డి, లింగంపల్లి వెంకటయ్య, వాకిటి చక్రవర్తి, బుయ్య గిరి, మరపాక లింగరాజు, సతీష్, సైదులు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు పాల్గొనడం జరిగింది.



# నూతన డిఎంహెచ్ఓ ను కలిసిన

## 108,102 జిల్లా మేనేజర్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ జిల్లాకు నూతనంగా వచ్చిన జిల్లా వైద్యాధికారి మల్లికార్జునరావు ని తన కార్యాలయంలో జిల్లా 108 అధికారి మండ శ్రీనివాసు మరియు సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.అదేవిధంగా జిల్లాలో 108 అంబులెన్స్,102 అమ్మఒడి సేవల ఆగస్టు మరియు సెప్టెంబర్ మరియు అక్టోబర్ నెలల పెర్ఫార్మెన్స్ గురించి వివరించడం జరిగింది.ఈ సంధ్భంగా ప్రస్తుతం జిల్లాలో 13 మండలాలకు గాను 2 మండలాలకు ఒకటి చొప్పున 108 మరియు 102 వాహనాలు కలవు ప్రతి మండలానికి 108 మరియు 102 సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది దీనికి డిఎంహెచ్ఓ సానుకూలంగా స్పందించి సిబ్బందిని అభినందించడం జరిగింది.ఈ కార్ర్యమంలో సిబ్బంది రవికుమార్,రాంబాబు, భాస్కర్ మరియు సంపత్ లు పాల్గొన్నారు.




# ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట ఉపాధ్యక్షులు మొగుల్ల రాజిరెడ్డి కి శుభాకాంక్షలు

కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొంగరి లింగం (చంటి)

మన సాక్షి గొంతుక: యాచారం ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులైన శుభ సందర్భంగా మొగుళ్ళ రాజిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాన్ని అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు.



# తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో

## క్రీడసమీక్ష సమావేశం

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో తెలంగాణ రాష్ట్రంలో నూతన క్రీడవిధాన రూపకల్పన, స్పోర్ట్స్ హబ్, సీఎం కప్ మరియు ఇతర కీలక అంశాలపై తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఈరోజు గచ్చిబౌలి స్టేడియంలో సమీక్ష సమావేశం నిర్వహించింది.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి జయేష్ రంజన్, పీసీసీ అధ్యక్షులు, తెలంగాణ కరాటే అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి, రామగుండం శాసనసభ్యులు మరియు శాప్ మాజీ చైర్మన్ ఎం. ఎస్. రాజ్ ఠాకూర్, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోని బాల దేవి, తెలంగాణ ఒలింపిక్ కార్యదర్శి జగదీశ్వర్ యాదవ్, వివిధ క్రీడ సంఘాల ప్రతినిధులు మరియు స్పోర్ట్స్ అథారిటీ అధికారులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో భాగంగా, రాష్ట్రంలో క్రీడలను అభివృద్ధి చేయడం, సౌకర్యాలను మెరుగుపరచడం, యువతలో క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించడం వంటి అంశాలపై చర్చలు జరిగాయి.



# నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవంలో

## పాల్గొన్న నల్గొండ జిల్లా ఎమ్మెల్సీ

మన సాక్షి గొంతుక ప్రతి నిధి ఏడు కొండలు తిరుమలగిరి సాగర్ మండలం

నల్గొండ జిల్లా: నాగార్జునసాగర్ నియోజకవర్గం.శ్రీకళ ఫంక్షన్ హాల్ తుమ్మడం నందు.తిరుమలగిరి ( సాగర్) మండలం,రాజవరం గ్రామ వాస్తవ్యులు, మాజీ నీటి సంఘం చైర్మన్ మేకల గురువయ్య యాదవ్ మనమరాలు మనీషా నూతన పట్టు వస్త్రాలంకరణ మహొూత్సవంకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిననల్గొండ జిల్లా శాసన మండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి ఎమ్మెల్సీతో పాటు.మాజీ ఎంపీపీ అల్లి పెద్ది రాజు యాదవ్,బి.ఆర్.యస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు బీవీ రమణ రాజు,బోయ గూడెం గ్రామ తాజా మాజీ సర్పంచ్ నెమలి కృష్ణారెడ్డి, రాజవరం గ్రామ తాజా మాజీ సర్పంచ్ పోలేపల్లి అంజి,బి.ఆర్.యస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగిటండ్ల వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు బిక్ష నాయక్,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు పుల్లం రాజు,నాయకులు చింతకాయల నర్సింహా,పోలేపల్లి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



# యాదవుల సాంస్కృతికి ప్రతీక

## - సదర్ ఉత్సవాలు

మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, సదర్ ఉత్సవాలు యాదవుల సాంస్కృతికి ప్రతీకగా నిలుస్తాయని, అలాగే యాదవుల ఐక్యతను, జంతువుల పట్ల వారి ప్రేమను, మరియు వారి జీవన విధానాన్ని ప్రతిబింబిస్తాయని అన్నారు. సోమవారం నందిగామ మండలం చేగుర్ గ్రామంలో నిర్వహించిన సదర్ ఉత్సవాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు.ఎమ్మెల్యే శంకర్ తన ప్రసంగంలో, పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి పొందుతున్న యాదవ సోదరులు తమ పశువులను పవిత్రంగా చూడడం, దున్నపోతులను శ్రద్ధగా పెంచుకోవడం సదర్ ఉత్సవాల ప్రత్యేకత అని తెలిపారు.అలాగే, యాదవుల సాంస్కృతికి పునాదిగా నిలిచిన సదర్ పండగను అధికారికంగా ప్రకటించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డిదే అని, ఇది యాదవ సోదరులకు గర్వకారణం అని పేర్కొన్నారు. ఈ ఉత్సవాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పులి రాజు నృత్యాలు, దున్నపోతుల విన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, యాదవ సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

